సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
సోమవారం 24 ఫిబ్రవరి 2025 పేజీలు 8


## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 మెయిన్స్

**పేపర్-1కు 83.89 శాతం, పేపర్-2కు 83.62 శాతం హాజరు**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : జిల్లాలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ)- గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష ప్రశాం తంగా ముగిసినట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ 2

# అసౌకర్యంగా...

## గుడ్లవల్లేరు బస్ షెల్టర్





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు బస్ షెల్టర్ ప్రయాణీకులు వేచివుండలేని స్థితికి చేరింది. అపరిశు భ్రంగా వుండి దుర్వాసనలు వెదజల్లుతూ వుంది. బెంచీలపై మద్యం సేవించిన వ్యక్తులు, **మిగతా 2లో...**



### శివరాత్రి భక్తులకు రహదారి

# తిప్పలు తప్పవా?

2



## ఆలపాటిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లా కూటమి అభ్యర్థి ఆల పాటి రాజేంద్రప్రసాద్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని జనసేన నాయకులకు కార్యక ర్తలకు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి పిలుపునిచ్చారు. మచిలీ పట్నంలో జనసేన పార్టీ ఇంచార్జ్ పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్త బండి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన జనసేన పార్టీ పార్లమెంట్ విస్తృతస్థాయి **మిగతా 2లో...**




(మొదటిపేజీ తరువాయి)

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 మెయిన్స్

ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడలో 19 కేంద్రాల్లో 8,792 మంది అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు చేయగా.. ఉదయం జరిగిన పేపర్-1కు 83.89 శాతం (7,376), మధ్యాహ్నం జరిగిన పేపర్-2కు 83.62 శాతం (7,352) మంది హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షను విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన కోఆర్డినేటింగ్, కస్టోడియన్, రూట్, లైజనింగ్ అధికారులు తదితరులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షను విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం, విద్యుత్, ప్రజా రవాణా తదితర శాఖల అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.

## శివరాత్రి భక్తులకు రహదారి తిప్పలు తప్పవా?



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాత ఎడ్లంకలో కొలువైయున్న పురాతన శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవాలయం వద్ద జరిగే మహాశివరాత్రి పుణ్య స్నానాలకు వచ్చే వేలాదిమంది భక్తులకు రహదారి తిప్పలు తప్పేలా లేవని స్థానికులు వాపోతున్నారు. కృష్ణానది గర్భంలో కొలువై ఉన్న స్వామి వారి ఆలయానికి చేరుకోవాలంటే నదిపాయ దాటి వెళ్లాల్సి ఉంటుంది. పాయలో ఏర్పాటుచేసిన కాజ్వే సమీపాన ఉన్న బుసక రోడ్డు వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకంగా మారనుందని, ద్విచక్ర వాహనం వెళ్లడమే కష్టంగా ఉన్న దారిలో మహాశివరాత్రికి మొక్కులు తీర్చుకునేందుకు తరలివచ్చే ఎడ్ల బండ్లు, ట్రాక్టర్ల తాకిడికి రహదారి అనుకూలంగా లేదని గ్రామస్తులు వాపోతున్నారు. వ్యాపారస్తులకు భక్తులకు ఇది తీవ్ర శాపంగా మారనుందని ప్రభుత్వ అధికారులు ఆలయ ధర్మకర్తలు ఎండోమెంట్ అధికారులు ఈ విషయంపై దృష్టి సాధించకపోవడం అవగాహన లోపమో లేక నిర్లక్ష్యమో వారికే తెలియాలని గ్రామానికి చెందిన దోవా గోవర్ధన్ అన్నారు. మరో రెండు రోజుల్లో వేలాది మంది భక్తులు వచ్చే ఈ మహాశివరాత్రికి నది వద్ద ఉన్న బుసక కట్టకు కనీసం గ్రావెల్ తో లెవలింగ్ చేస్తే భక్తుల రాకపోకలు సజావుగా సాగుతాయని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

### పత్రికా ప్రమాణాలు పెరిగేందుకు

## సంఘాలు దోహదం చేయాలి



అవనిగడ్డ ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్

**కూచిపూడి మేజర్ న్యూస్ :** పత్రికా ప్రమాణాలు పెరిగేందుకు సంఘాలు దోహదం చేయాలని అవనిగడ్డ ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం కూచిపూడిలోని ఎస్ఎస్ఎల్ కన్వెన్షన్ సెంటర్లో అఖిల భారత వార్తాపత్రిక ఉద్యోగుల సమాఖ్య కేంద్ర కార్యవర్గ సమావేశాలను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ ఫర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్స్ ప్రధాన కార్యదర్శి చలాది పూర్ణచంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పత్రికారంగంలోని ఉద్యోగ, పాత్రికేయ సంఘాలు ఉద్యోగుల సమస్యల పరిష్కారంతోపాటు భద్రతకు, పత్రికా ప్రమాణాలు పెరిగేందుకు కృషి చేయాలని కోరారు.

# అసౌకర్యంగా గుడ్లవల్లేరు బస్ షెల్టర్



(మొదటిపేజీ తరువాయి)

యాచకులు పడుకుని ఉండడం, పోర్టికోలో స్కూటర్లు, సైకిళ్ళు పార్క్ చేసి ఉండడం, షెల్టర్ ముందు ఆటోలు బైకులు స్టాండ్ చేసుండడంతో ప్రయాణికుల అగచాట్లు అన్నియిన్నీకావు. విద్యార్థినీ, విద్యార్థులు ప్రయాణికులు ముక్కులు మూసుకుంటూ షెల్టర్ ముందు రోడ్డుపైనే బస్సుల కొరకు వేచి వుండాల్సిన అగత్యం ఏర్పడింది. అలాగే లోపల అంటించిన పోస్టర్లు చినిగి, బూజులుపట్టి బస్ షెల్టర్ ఆవరణ అపరిశుభ్రంగా మారింది. మనుషులు, జంతువులు విసర్జించిన మలమూత్రాలు సైతం దర్శనమిస్తున్నాయి. అలాగే బస్ షెల్టర్



ఎడమ పక్కనవున్న టాయిలెట్స్ ప్రయాణీకులు వాడడానికి వీలులేని స్థితిలో వున్నాయి. కుడిపక్కనున్న మంచినీటి బావి పాడుబడింది. అలాగే బస్ షెల్టర్ పైనున్న జాతీయ నాయకుల విగ్రహాలు కనిపించకుండా ఫ్లెక్సీలతో మూసివేసేస్తున్నారు. వెరసి బస్ షెల్టర్ అసౌకర్యాల నిలయంగా మారింది. కలసి శ్రమిద్దాం -ప్రగతి సాధిద్దాం లో భాగంగా పదవ ఆర్థిక సంఘం నిధులు, పంచాయతీ నిధులతో అప్పటి గ్రామ పంచాయతీ సర్పంచ్ పొట్లూరి శ్రీదేవి గుడ్లవల్లేరు ప్రధాన సెంటరులో రెండు అంతస్తులుగా బస్ షెల్టర్ నిర్మించారు. పై అంతస్తులో ఒకపక్క స్ఫూర్తి కొరకు జాతీయ నాయకులు మహాత్మా గాంధీ, కస్తూర్బా గాంధీలు, భారత ప్రథమ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూల విగ్రహాలు, షెల్టర్ నిర్వహణ ఆదాయం కొరకు రెండు షాపులు(అద్దెకు), క్రింది భాగంలో బస్ షెల్టర్, మెట్ల క్రింది గదిలో గ్రామ పెద్దలు వల్లభనేని బాబూరావు దాతృత్వంతో మంచినీటి కూలర్ ఏర్పాటు చేస్తూ గుడ్లవల్లేరు గ్రామానికి తలమానికంగా నిర్మించారు. పెద్దలు సదాశయంతో అంతటి ఆకర్షణీయతతో నిర్మించిన బస్ షెల్టర్ నేడు అసౌకర్యంగా మారడంపై ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



జానకీ రాముల ప్రతిష్టలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీరాఘవరపు వెంకట కృష్ణమ్మ జానకీ రామాలయంలో ప్రతిష్టా మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రతిష్టా మహోత్సవంలో భాగస్వాములు అయ్యారు. ఆలయ నిర్మాతలచే వేద పండితులు హోమాది క్రతువులతో ప్రతిష్ట గావించారు. భక్తులు వేలాదిగా తరలివచ్చి ప్రతిష్టా మూర్తులను తిలకించి అన్నప్రసాదం స్వీకరించారు.


## కృష్ణా జిల్లాలో విషాదం.. ఇద్దరి మృతి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లాలో ఆదివారం విషాదం చోటు చేసుకుంది. పోలవరం లాకులు కొమ్మూరు వద్ద నీటిలో పడి ఇద్దరు యువకులు మరణించారు. వీరవల్లి ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. షేక్ నాగూర్ బాషా (16), షేక్ షరీఫ్ (16) తన తండ్రితో కలిసి చేపల వేటకు వెళ్లారు. ఈ క్రమంలో వారు ఇద్దరూ కాలుజారి నీటిలో పడిపోయారు. వారిని రక్షించే ప్రయత్నం చేసినప్పటికీ వారు మరణించారు. పోలీసులు మృతదేహాలను బయటకు తీశారు.

# ఆలపాటిని భారీ మెజార్టీతో గెలిపించాలి

(మొదటిపేజీ తరువాయి)



సమావేశం ఆర్కే ప్యారడైజ్లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి పార్లమెంట్ పరిధిలోని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలతో ఈనెల 27వ తేదీన జరగనున్న పట్టభద్రుల ఎన్నికలపై జనసేన పార్టీ శ్రేణులు బాధ్యతగా ఎమ్మెల్సీ ఎన్నికలలో సమన్వయంతో పనిచేసిఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి కృషి చేయాలని తెలిపారు. విధ్వంసకర పాలన నుండి అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో ముందుకు వెళుతుందని, మచిలీపట్నం పార్లమెంట్ అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహకారాలతో ప్రజల ఆశీస్సులతో ఎన్నుకోబడిన పార్లమెంట్ సభ్యుడిగా తన బాధ్యతను నెరవేరుస్తానని,బందరు పోర్ట్ ను అభివృద్ధి చేసి బందరు ప్రజల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చి బందరు ప్రజలకు పోర్టును అంకితం ఇస్తానని బాలశౌరి తెలిపారు. ఉమ్మడి కృష్ణ గుంటూరు పట్టభద్రుల ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం పట్టభద్రుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మార్గమని తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓటును ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు వేసి అఖండ ఘన విజయం చేకూర్చాలని పట్టభద్రుల ఓటర్లకు బాలశౌరి పిలుపునిచ్చారు.సభాధ్యక్షులు బండి రామకృష్ణ ప్రసంగిస్తూ భారతదేశ చరిత్రలో 100% స్ట్రైక్ రేటుతోవిజయం సాధించిన ఏకైక పార్టీ జనసేన అని అది పవన్ కళ్యాణ్ పవర్ అని ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా కూటమి బలపరిచిన ఆలపాటి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్తగా నా సహకారం ఉంటుందని తెలుపుతూ సభకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని నియోజవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ప్రతినిధులు,జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు నియోజవర్గ పట్టణ మండల వివిధ అధికార పదవి హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# ఖజానా శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి



## అప్సస జిల్లా అధ్యక్షులు కాకాని నాగేశ్వరరావు

**విజయవాడ మేజర్ న్యూస్ :** అపరిష్కృతంగా ఉన్న ఖజానా విభాగం ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ అండ్ ఎకౌంట్స్ సర్వీస్ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా సంఘ నూతన కార్యవర్గం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని సంఘ నూతన అధ్యక్షులు కాకాని నాగేశ్వరరావు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఖజానా శాఖ ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఆదివారం గవర్నర్ పేటలోని ఖజానా శాఖ కార్యాలయంలో ఎన్నికల అధికారి షేక్ హసీనా బేగం నిర్వహించారు. జిల్లా కార్యవర్గంలోని 11 పదవులు ఒక్కొక్క పదవికి ఒక్కొక్కరే నామినేషన్ దాఖలు చేసినందున కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు ఆమె తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షులుగా కాకాని నాగేశ్వరరావు కార్యదర్శిగా ఏలూరి నరేష్ (సీనియర్ అకౌంటెంట్, జగ్గయ్యపేట) సహాధ్యక్షులుగా కె. మల్లేశ్వర రావు (విజయవాడ ఎస్టిఓ), ఉపాధ్యక్షులుగా అర్షద్ ఒమర్ (తిరువూరు ఎస్టిఓ), బి. సరళ కుమారి (సీనియర్ అకౌంటెంట్, విజయవాడ), ఎండి జమీలున్నీసా (సీనియర్ అకౌంటెంట్, విజయవాడ), కార్యదర్శిగా ఎం. ప్రవీణ్ బాబు (సీనియర్ అకౌంటెంట్, విజయవాడ), కార్యనిర్వాహక కార్యదర్శిగా అబ్దుల్ వదూద్, సంయుక్త కార్యదర్శులుగా బి. చిన్న నిర్మల, వి. శ్రీనివాస్, ఎన్. భార్గవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సంఘ సభ్యులు తమ మీద ఉన్న నమ్మకం తో ఏకగ్రీవం గా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ఖజానా శాఖ ఉద్యోగుల సమస్యల రాష్ట్ర సంఘం నాయకుల దృష్టికి, ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. పదవులు పొందిన ప్రతి ఒక్కరు క్షేత్రస్థాయిలో ఖజానా శాఖ ఉద్యోగులు అందుబాటులో ఉంటూ స్నేహపూర్వక వాతావరణంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఎన్నికలకు సహాయ ఎన్నికల అధికారిగా ఫయాజ్ అహమ్మద్, పరిశీలపరాలిగా జె. కరుణ వ్యవహరించారు. నూతన కార్యవర్గానికి పలు ఉద్యోగ సంఘాల నాయకులు ఖజానా శాఖ అధికారులు ఉద్యోగులు అభినందనలు తెలిపారు.



## నాగేంద్ర స్వామి ఆలయంలో ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం చిలకలపూడి లో వేంచేసి ఉన్న శ్రీ మానస పుత్రి నాగ కన్య నాగేంద్ర స్వామి ఆలయంలో ఆదివారం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు తీర్థం ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చిలకలపూడి తో పాటు సర్కార్ తోట, కొబ్బరి తోట, ఎన్టీఆర్ కాలనీ, శ్రీనివాస్ నగర్, నవీన్ మిట్టల కాలనీ, సిఎస్ఆర్ నగర్, ఉల్లిపాలెం, కొత్తపేట తదితర ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. బ్రహ్మశ్రీ వేమూరి శ్రీనివాసా శర్మ చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు, చల్లపల్లి వాస్తవ్యులు బెల్లంకొండ శివకేశవులు, ఆయన సతీమణి శిరీష, బొమ్మిడి పాండురంగారావు సుజాత దంపతులు, నవకాంత్ దంపతులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా రామిశెట్టి రమేష్



**విజయవాడ మేజర్ న్యూస్ :** రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం గాంధీనగర్, శ్రీ రామ ఫంక్షన్ హాల్ లో జరిగింది. పేరం శివ నాగేశ్వరరావు నేషనల్ సెక్రెటరీ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటామని నిరంతరం ప్రజల్లో తిరుగుతామని అంబేద్కర్ ఆశయాలని ముందుకు తీసుకెళ్తూ బలహీన వర్గాలకు అండగా ఉంటానని తెలియజేశారు. రామిశెట్టి రమేష్ నీ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ కేంద్రమంత్రి రామదాసు అథవాలే ఉత్తర్వులు జారీ చేశారు అని పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ పత్రిక సమ్ముఖాన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మక్కా జయరాజు, ఫణింద్ర,మిరియాల వెంకట రామయ్య, బెజవాడ సాంబయ్య, రాము, సాంబశివరావు పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తండ్రి బాటలోనే సమాజ సేవ కొనసాగిస్తా

## డాక్టర్ ఉప్పులేటి దేవి ప్రసాద్



**గన్నవరం, మేజర్ న్యూస్ :** కార్మికనాయకుడు, కమ్యూనిస్ట్ నాయకుడు, బందారుగూడెం గ్రామ సర్పంచ్ కి.శే ఉప్పులేటి ప్రసాద రావు శత జయంతి కార్యక్రమం బాపులపాడు మండలంలోని బందారుగూడెం గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ వడ్లమూడి తిరుపతిరావు సభాధ్యక్షత వహించగా,ఉపన్యాసకులుగా రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి కొరివి వినయ్ కుమార్,దళిత బహుజన ఫ్రంట్ నాయకులు మేళం భాగ్యరావు, కుమారులు డాక్టర్ ఉప్పులేటి దేవి ప్రసాద్ ఐ.ఆర్.ఎస్ రిటైర్డ్, ఉప్పులేటి అభయ్ నేతాజీ, సత్య ప్రసాద్, సుందర ప్రసాద్, డా. తారక ప్రసాద్, కుమార్తెలు మనోహర ఝాన్సీ, ఉదయకుమారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ కీర్తిశేషులు ఉప్పులేటి ప్రసాద రావు, బందారుగూడెం గ్రామ సర్పంచ్‌గా గ్రామానికి రోడ్డు కోసం బంగారుగూడెం నుండి తెలప్రోలు వరకు గ్రామస్తులను/ రైతులను ఒప్పించి స్థల సేకరణ చేసి గ్రావెల్ రోడ్డు సాధించేందుకు కృషి చేశారని, ప్రజలను సమీకరించి, శ్రమదానంతో ఆ రోజుల్లో రోడ్డు పూర్తి చేశారని, బందారుగూడెం గ్రామానికి విద్యుత్ తీసుకురావడానికి అవిరళ కృషి చేశారని, గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేసి గ్రామస్తుల మన్నన పొందారని తెలియజేసారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉప్పులేటి దేవి ప్రసాద్ ఐ.ఆర్.ఎస్ రిటైర్డ్ మాట్లాడుతూ మా తండ్రి కి.శే ఉప్పులేటి ప్రసాద్ రావు వారసులుగా తమ కుటుంబ సభ్యులు కూడా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసామని, చేస్తున్నామని తెలియజేశారు.

# న్యాయం చేయండి.. లేదంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటా



**విజయవాడ మేజర్ న్యూస్ :** తన స్థలం కబ్జా చేస్తున్నారంటూ బాధితుడు బాధితుడు జొన్నాదుల మోహన వెంకట కృష్ణ గాంధీనగర్ హనుమంతరాయ గ్రంథాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మోహన్ కృష్ణ మాట్లాడుతూ జి.కొండూరు మండలం వెల్లటూరు గ్రామం లో 100 గజాల రేకుల షెడ్డు 2021 వ సంవత్సరం లో నాగరాజు అనే వ్యక్తి దగ్గర కొన్నానని, ఇంటి కి సమీపంలో ఉన్న గంగనమ్మ బొడ్డు రాయిని ఆధునీకరణ పేరుతో అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారన్నారు. ఈ నిర్మాణం వలన ఇంటి నుంచి బయటకు వచ్చే మార్గం లేకుండా పోయిందన్నారు. కేవలం తన స్థలాన్ని కబ్జా చేసేందుకే ఈ అక్రమ నిర్మాణాన్ని చేపట్టారన్నారు. ఇదేమని ప్రశ్నించిన తనపై దాడులకు, పాల్పడుతున్నారు. టీడీపీ నేత, మైలవరం మండలం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మాధు ఆంజనేయులు, మాధు తిరుపతి రావు, మాధు శ్రీనివాసరావు, మాధు సర్వేశ్వరరావు, మారెం రాంబాబులు దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటిలో అద్దెకు ఉండే వారిని బెదిరించి బయటకు పంపేశారని, ఇంటికి వచ్చే తాగునీరు, డ్రైనేజి పైప్ లైన్ లు, మెట్ల మార్గాన్ని పగలగొట్టారన్నారు. జి.కొండూరు పోలీస్ స్టేషన్ లో డిసెంబర్ 9 వ తేదీన ఫిర్యాదు చేసానని, కలెక్టర్ కు, సీపీ కు కూడా ఫిర్యాదు చేసానని అధికారులు, పోలీసుల నుంచి స్పందనలేదన్నారు. ఆస్తిని తక్కువకు అమ్మమని బెదిరిస్తున్నారని, ఆరుగురు నుంచి ప్రాణహాని ఉందన్నారు. పోలీసులు అధికారులు తనకు న్యాయం చేయని పక్షంలో కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## వైభవంగా సూర్యభగవానుని శాంతి కళ్యాణం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో కొలువై ఉన్న ఉషాపద్మినీ సమేత సూర్యనారాయణ స్వామి వారి శాంతి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆదివారం ఉదయమే ఆలయ అర్చకులు దీవి నరసింహామూర్తి వేద మంత్రోచ్ఛారణ నడుమ స్వామి వారికి చందనాది ద్రవ్యాలతో ప్రత్యేక అలంకరణ చేసి విశేష పూజలు నిర్వహించారు. చందనపు పట్టుతో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా జిల్లా నుండే కాకుండా పలు జిల్లాల నుండి భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ సిద్ధాంతి రామచంద్ర రావు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు తుంగల వీర వసంతరావు ఇందిరా దంపతులు భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించి భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## వైభవంగా ఆంజనేయ స్వామి వార్షికోత్సవ వేడుకలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మోదుమూడిలో కొలువై ఉన్న ప్రసన్న ఆంజనేయ స్వామివారి ఆలయ 60వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. మూడు రోజులు పాటు జరిగే ఉత్సవాలను ఆలయ అధ్యక్షులు సిర్విశెట్టి రాజేశ్వరరావు ప్రారంభించారు. దీవి పార్థసారథి ఆచార్యులు ఆధ్వర్యంలో అర్చకుల బృందం విఖనాచార్యులు, గట్టు కళ్యాణ్,వజ్జుల శ్రీనివాసులు ప్రసన్నాంజనేయ స్వామి వారికి పంచామృత, గోక్షీర అభిషేకాలు, సింధూర అర్చనలు చేసి స్వామివారినీ విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. భక్తులు విరివిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని రంగు రంగు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు

## కెయూ నూతన ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య రాంజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా విశ్వవిద్యాలయం తో పాటు అనుబంధ కళాశాలలలో విద్యార్థుల చేరిక కు ప్రథమ ప్రాధాన్యత ఉంటుందని కృష్ణా విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతి ఆచార్య కె రాంజీ పేర్కొన్నారు. ఆదివారం కె యూ ఉపకులపతిగా ఆయన భాధ్యతలు స్వీకరించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రస్తుతం విశ్వవిద్యాలయంలో నిర్మాణం లో ఉన్న అన్ని భవనాలను పూర్తి చేయడం తో పాటు ఏడాది లోపు బాలుర వసతి గృహ భవన నిర్మాణం పూర్తి చేస్తామని ప్రకటించారు. అన్ని రంగాల్లో విశ్వవిద్యాలయం ను ముందుకు తీసుకుని వెళ్లడం తో పాటు ప్రాంగణంలో పచ్చదనం పెంచడానికి సిబ్బందిని, విద్యార్థులను భాగస్వాములను చేస్తూ ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం ద్వారా క్రీడా ప్రాంగణం ను అభివృద్ధి చేస్తామని ఓ ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. సమావేశంలో రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు, విభాగ అధిపతులు పాల్గొన్నారు. తొలుత నూతన ఉపకులపతి గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య కె రాంజీ నీ విశ్వవిద్యాలయ ఆధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మర్యాద పూర్వకంగా కలుసుకుని అభినందనలు తెలిపారు.



## శ్రీ కొండలమ్మకు భక్తుల పాలపొంగళ్ళు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మ వారి దేవస్థానంలో 23న ఆదివారం సంధర్భంగా శ్రీ అమ్మవారిని సుమారు 22,000 పైగా భక్తులు దర్శించుకొన్నారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొనినారు. శ్రీ అమ్మవారి దేవస్థానంనకు విచ్చేసిన భక్తులకు త్రాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు, ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. శ్రీ కొండలమ్మ అమ్మ వారి దర్శనంనకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు, అవాంఛనీయ, సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు ఎస్ఐ ఎన్వివి.సత్యనారాయణ, వారి సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేసారు.

## ఎర్రన్నాయుడు పోరాట స్ఫూర్తి ప్రతీ ఒక్కరికీ ఆదర్శం





**గుడివాడ, మేజర్ న్యూస్ :** పేదల ప్రక్షణ నిలబడి వారికి ఎనలేని సేవలు చేసిన నాయకుడు ఎర్రన్నాయుడని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. కేంద్ర మాజీ మంత్రి, కింజరాపు ఎర్రన్నాయుడు 68వ జయంతి వేడుకలను ఆది వారం స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలోని పజా వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ ఎర్రన్నాయుడు పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని యువత నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, నాయకులు రెడ్డి షణ్ముఖ, వంగపండు ఆదినారాయణ, అడుసుమిల్లి శ్రీనివాస్, సింగవరపు ప్రభాకర్, గొర్రెల నరేంద్ర, అమర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుల కుటుంబాలను జనసేన పార్టీ సమన్వయకర్త రమాదేవి పరామర్శ



వీరులపాడు, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్: మండలం లోని బోదవాడ గ్రామంలోని ఎస్సీ కాలనీలో రెంటపల్లి మల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకొని మరణించగా వారి కుటుంబ సభ్యులను తంబళ్ళపల్లి రమాదేవి పరామర్శించారు. ఇరు కుటుంబాలకు జనసేన పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, మీకు ఎలాంటి సహాయం కావాలన్నా నాకు తెలియపరచండి అనీ, ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని వారికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కంచికచర్ల, వీర్లపాడు మండల అధ్యక్షులు నాయిని సతీష్ బేతపూడి జయరాజు, కునికినపాడు గ్రామ సర్పంచ్ బండారుపల్లి సత్యనారాయణ జనసేన నాయకులు దేవి రెడ్డి శ్రీనివాసరావు, కంభంపాటి తిరుమలరావు, ఎర్రబడి సురేష్, జనసేన నాయకులు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల చేతికి రికవరి మొబైల్ ఫోన్లు









## సుమారు 60 లక్షల విలువైన 372 మొబైల్ ఫోన్ల రికవరీ

### రికవరీ ఫోన్లను బాధితులకు అందించిన సీపీ ఎస్.వి.రాజ శేఖర బాబు



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు మొబైల్ ఫోన్ రికవరీ డ్రైవ్ లో భాగంగా రికవరి చేసిన 372 మొబైల్ ఫోన్లను ఆదివారం కమాండ్ కంట్రోల్‌లో పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఫిర్యాదు దారులకు అందజేశారు. ఈ నాల్గవ విడత రికవరీ ఫోన్ల విలువ సుమారుగా రూ. 60 లక్షలు ఉండవచ్చు. ప్రజల వద్ద నుండి దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సిఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ ద్వారా రికవరీ చేయడం జరుగుతోంది. ఫిర్యాదు దారులు తమ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నప్పుడు, పోలీసులకు ఫిర్యాదు చేస్తే, పోలీసులు ఐఎంఈఐ నెంబర్లు, బిల్లు, అడ్రస్ ప్రూఫ్ లను సిఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేస్తారు. దీని తర్వాత, ఫిర్యాదుదారులకు ఒక ఎక్నాలెడ్జ్మెంట్ నెంబర్ నెంబర్ వస్తుంది. టిఎస్ పి (టెలికాం సర్వీస్ ప్రొవైడర్) వారు ఈ ఐఎంఈఐ నెంబర్లను బ్లాక్ చేసి, ప్రస్తుతం ఆ ఫోన్ ను ఎవరు వాడుతున్నారో వారి వివరాలను పోలీసులకు అందిస్తారు. ఇలా రికవరీ అయిన మొబైల్ ఫోన్లను తిరిగి ఐఎంఈఐ నెంబర్‌ను అన్‌బ్లాక్ చేసి ఫిర్యాదు దారులకు అందజేస్తారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సాంకేతికత ఆధారంగా ఫోన్లను గుర్తించి రికవరీ చేశాం, గతంలో కూడా ఇదే విధంగా భారీగా ఫోన్లను స్వాధీనం చేసుకున్నాం, ఫోన్ పోయిన వెంటనే పోలీసు లకు సమాచారం ఇస్తే గుర్తించే అవకాశం ఉంటుంది. మేము ఏ ఫోన్ ఎక్కడ ఉందో సాంకేతిక పరిజ్ఞానం తో గుర్తించాం, నేడు ఫోన్ లోనే ప్రతి మనిషి జీవితం ఉంటుంది. బ్యాంకు లావాదేవీలు, ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఫోన్ తోనే ముడిపడి ఉన్నాయి. మరికొన్ని ఫోన్లను గుర్తించాల్సి ఉంది.. త్వరలో వాటిని కూడా స్వాదీనం చేసుకోవడం జరుగుతుంది. ఇటీవల ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ బాగా ఎక్కువ అయ్యాయి. ప్రజలు ఆశ తో వెళ్లి మీరు ఇరుక్కొ పోవద్దు. మీరు తొలుత వేసే పది రూపాయల కు ముప్పై తిరిగి వేసి నమ్మకం కలిగిస్తారు, ఆ తరువాత వేలు, లక్షల్లో మీ ఎకౌంటు ద్వారా దోచేస్తారు. మొదట వేసిన ముప్పై వేరొకరి డబ్బులు దాని వలన మీరు కూడా ముద్దాయిలు అవుతారు. ప్రజలు ఇటువంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి, రోడ్ సేఫ్టీ, సైబర్ సేఫ్టీ పట్ల అవగాహన పెంచుకోవాలి. ప్రతి ఒక్కరూ సేఫ్టీ కల్చర్ ను అలవరచుకోవాలి, సురక్ష కమిటీ లు బాగా పని చేస్తున్నాయి. కృష్ణలంక సిఐ నాగరాజు ఆధ్వర్యంలో కెమెరాలు పెట్టి, సురక్ష కమిటీ ల ద్వారా కేసులు చేధించారు. విజయవాడ వ్యాప్తంగా 1260 కెమెరాలు పెట్టాం, మార్చిలో ఒక నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. అపార్ట్మెంట్ ల వద్ద లోపల, బయట సిసి కెమెరా లు ఉండాలి, బైక్ దొంగిలిస్తే వెంటనే తెలిసేలా సాంకేతికత ను అందుబాటులో కి తెస్తున్నాం, ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించండి, హెల్మెట్, సీటు బెల్ట్ ధరించి వాహనాలు నడపండి, మీ కుటుంబాలకు మీరే ఆసరా, అండ, దండ అని గుర్తుంచుకోండి. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ అధికారులను, సిబ్బందిని అభినందించారు. సదరు మొబైల్ ఫోన్లను తమిళనాడు, తెలంగాణ, కేరళ, ఇతర రాష్ట్రాల నుంచి రికవరీ చేయడం జరిగింది. ఫిర్యాదుదారుల అందరి ఐఎంఈఐలను సర్వీస్ ప్రోవైడర్లకు పంపించడం జరుగుతుంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు అద్భుతమైన టెక్నాలజీ తయారు చేశారు. సిఈఐఆర్ ద్వారా ఫోన్లను రికవరి చేయడం జరిగింది. ఇప్పటికే సైబర్ నేరాలపై తీయనుకోవాల్సిన జాగ్రత్తలపై పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, నగరంలో సైబర్ నేరాలు జరుగకుండా నిరోధించడం జరుగుతుంది. 1930 ఉపయోగాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. అందరూ వారి సేవలను వినియోగించు కోవాలి.. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడిన వెంటనే మీరు 1930కి కాల్ చేస్తే ఆయా అకౌంట్ లను ఫ్రీజ్ చేయడం జరుగుతుంది. ప్రస్తుత కాలంలో మొబైల్ మన జీవితంలో చాలా ముఖ్యం అయ్యింది. కావున ఈ మొబైల్ రికవరీ మీకు స్వాంతన కలిగిస్తుందని తెలియజేసారు. ఇప్పటి వరకు మూడు విడతలలో ఎన్.టి.ఆర్.జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు మొత్తం 2,205 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి, ప్రజలకు తిరిగి అందజేయడం జరిగిందని తెలియజేశారు. కాబట్టి, ప్రజలు సిఈఐఆర్ పోర్టల్ సేవలను వినియోగించుకొని, తమ పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి పొందాలని పోలీస్ శాఖ సూచించింది. ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు గౌతమీ షాలి, కే.తిరుమలేశ్వర్ రెడ్డి, కె.జి.వి. సరిత, ఎ. బి. టి. ఎస్. ఉదయారాణి, ఎం కృష్ణ మూర్తి నాయుడు, ఎస్. వి. డి. ప్రసాద్, ఏ.డి.సి.పి. జి.రామ కృష్ణ, సైబర్ క్రైమ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



























### పట్టణంలో ఎమ్మెల్యే సౌమ్య

## ముమ్మర ప్రచారం

**నందిగామ, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగానందిగామ పట్టణంలో పలు హాస్పిటల్స్ సందర్శించి అధ్యాపకులను, గ్రాడ్యుయేట్స్ ను





మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమినేతలతో కలిసి ఓటును ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అభ్యర్థించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ఈనెల 27వ తారీఖున ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి వేసి అఖండ మెజారిటీతో గెలిపించగలరని ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఆయిల్ బంక్ వారి బంపర్ ఆఫర్ మూడు కోట్ల బహుమతులు



**నందిగామ, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:**ప్రముఖ ఆయిల్ కంపెనీ ఇండియన్ ఆయిల్ వారు ఈ నూతన సంవత్సరంలో మహిళా దినోత్సవం రాష్ట్రవ్యాప్తంగా జరిగే బంపర్ డ్రాలో 1,62,094 బహుమతులను తమ వినియోగదారులకు అందించనున్నారని ఇండియన్ ఆయిల్ ఏరియా సేల్స్ ఆఫీసర్ వరప్రసాద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఈ డ్రాలో వినియోగదారులకు బహుమతులు అందిస్తు న్నామ న్నారు. మార్చి ఎనిమిదో తారీఖున డ్రా తీసి బహు మతులను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇండియన్ ఆయిల్ సేల్స్ మేనేజర్ వరప్రసాద్ మాట్లాడుతూ వినియోగదారులకు ప్రోత్సా హకంగా, గృహాలకు ఉపయోగపడే విధంగా నాలుగు మారుతి స్విఫ్ట్ 16 కార్లు,4 హోండా సిటీ కార్లు 4 రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్లు, 70 హీరో హోండా మోటార్ సైకిల్స్, 1000 ఐరన్ బాక్సులు,1000 పవర్ బ్యాంకులు, వెయ్యి బ్లూటూత్ స్పీకర్లు, 18000 డిజిటల్ వాచ్లు, 36000 చాపర్,లు 18 000 కారు వ్యాక్యూమ్ క్లీనర్లు అందిస్తున్నామని మొత్తం వీటి విలువ మూ డు కోట్ల రూపాయలు ఉంటుందని తెలిపారు. 300 రూపా యలు పైన పెట్రోల్,1000 పైన డీజిల్ పోయించుకున్న వినియోగదారులకి ప్రతిరోజు సెల్ నెంబర్లు నమోదు చేసి ఆన్లైన్ ద్వారా మార్చి 8వ తేదీన డ్రా తీస్తామన్నారు. వినియోగదారులు మధిర రోడ్ లోగల తాళ్లూరి పెట్రోల్ బంక్ లోఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని స్థానిక డీలర్ తాళ్ళూరి అరుణ తెలిపారు. వివరాలకు స్థానిక డీలర్ 9912665885 ను సంప్రదించాలని కోరారు.



## తిరునాళ్ల మహోత్సవాలకు టీడీపీ నాయకుల చేయూత

**నందిగామ, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పురస్కరించిన దక్షయగాసిగా పేరుగాంచిన నందిగామ మండలం దామలూరు కూడలిలో సంగమేశ్వర స్వామి తిరణాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రహదారి ఇరువైపులా ఏళ్ల తరబడి దట్టంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు, సోమవరం గ్రామానికి చెందిన జిల్లా టిడిపి వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి ఉప్పు కొండూరు గురు ప్రసాద్, సీనియర్ టిడిపి నాయకుడు మలినేడి శ్యాంప్రసాదులు సొంత నిధులతో మాగల్లు సోమవరం రహదారికి పలుచోట్ల పడిన గుంటలను మరమ్మత్తు పనులు చేయించగా, సోమవరం గ్రామపంచాయతీ నిధులతో ఇన్చార్జి కార్యదర్శి సాయి రోడ్డుకి ఇరువైపులా దట్టంగా పెరిగిన పిచ్చి మొక్కలను పా క్లీనర్ తో తొలగించారు. నాలుగు రోజులపాటు జరిగే సంగమేశ్వర స్వామి తిరణాలకు వచ్చే భక్తులు, వాహన చోదకులకు ఎలాంటి ప్రమాదాలు దొరక్కుండా పనులు చేపట్టారు. టిడిపి నాయకులు తోట నాగ మల్లేశ్వరరావు,ఉప్పుకొండూరు ప్రసాద్, శ్యాం ప్రసాద్, లకు పలు గ్రామాల ప్రజలు అభినందనలు తెలిపారు

## అరుదైన శస్త్ర చికిత్స చేసిన డాక్టర్ వంశీ



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడకు చెందిన డాక్టర్ పొట్లూరి వంశీకృష్ణ సైటస్ ఇన్వరసస్ టోటాలిస్ అనే అరుదైన శస్త్రచికిత్స చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఏలూరు రోడ్డులోని డా. పొట్లూరి వంశీ అసుపత్రిలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణానికి చెందిన మహిళకు ఎడమ ప్రక్క డొక్కలో నెప్పి రావడంతో వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పరీక్షలలో అమెకు సైటస్ ఇన్వరసస్ టోటాలిస్ అనే అరుదైన పరిస్థితి ఉందన్నారు. ఈ వ్యాధి ఉన్నవారిలో లివర్ ఎడవవైపు, గుండె కుడివైపుకు ఉంటుందన్నారు. 24గంటల నొప్పి వచ్చే ప్రేగు, గాల్ బ్లాడర్ కూడ ఎడమపైపునే ఉంటాయన్నారు. ఈ మహిళకు గాల్ బ్లాడర్లో రాళ్ళుతో పాటు మ్యూకోసిల్ వ్యాధి ఉన్నట్లు గుర్తించి, వెంటనే శాస్త్ర చికిత్స చేయడం జరిగిందన్నారు. లాప్రోస్కోపిక్ ద్వారా ఆపరేషన్ను డా. వసుంధర, డా. శివప్రసాద్ పాటు సిబ్బంది అజయ్ బాబు, శివాజీ, సాంబశివరావు, నవీన్లు విజయవంతంగా శాస్త్ర చికిత్స చేయడం జరిగిందన్నారు.

## ఇంటింటా తడి పొడి చెత్త సేకరణ



**రెడ్డిగూడెం, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:** పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు 22,23 తేదీలలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా రెడ్డిగూడెం మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో ఇంటింటికి తిరిగి తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకరమైన చెత్త వేరువేరుగా గ్రామపంచాయతీలో పని చేసే క్లాప్ మిత్రాలకు ఇవ్వాల్సిన అవసరం పై అవగాహన కల్పించడం జరిగింది. తడి చెత్తను ఉపయోగించి చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో వానపాములను ఉపయోగించి వర్మీ కంపోస్ట్ ను తయారు చేయడం జరుగుతుంది. పొడి చెత్తను సెగ్రిగేషన్ చేసి రీ సైక్లింగ్ నకు పంపడం జరుగుతుంది. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమం ద్వారా అవగాహన పొంది గ్రామ పంచాయతీకి సహకరించాల్సిందిగా పంచాయతీ విస్తరణ అధికారి ప్రభాకర రావు కోరారు. కార్యక్రమంలో ఈ ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికులు, క్లాప్ మిత్రాలు పాల్గొనడమైనది.

# గని ఆతుకూరులో తడి పొడి చెత్త పై స్పెషల్ డ్రైవ్









**కంచికచర్ల ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ :** గని ఆత్కూరు గ్రామంలో తడి చెత్త పొడి చెత్త కార్యక్రమం పై ఆదివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు గ్రామ కార్యదర్శి ఏలూరు కరుణ తెలిపారు గత రెండు రోజులుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రత్యేక శానిటేషన్ తో పాటు స్పెషల్ డ్రైవ్ ప్రతి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్త క్లాప్ మిత్ర లతో సేకరణ చేయటం జరిగిందన్నారు. గ్రామస్తులకు మైక్ ద్వారా, ఇంటింటికి తిరిగి తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పిస్తున్నారు. రోడ్డు కు ఇరువైపులా ఉన్న చెత్త కుప్పలను, పేడదిబ్బలను జెసిబి సహాయంతో ట్రాక్టర్ లో వేసి తొలగించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ షేక్ ఇబ్రహీం, గ్రామ కార్యదర్శి కరుణ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# రెండవ రోజు చెత్త సేకరణ పై ప్రత్యేక చర్యలు









**కంచికచర్ల ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ :** గొట్టుముక్కల గ్రామంలో ఆదివారం చెత్త ఏరివేత పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్లు కార్యదర్శి వి.వనిత తెలిపారు. గ్రామంలో గత రెండు రోజులుగా చెత్త సేకరణ చేయించడం జరుగుతుందన్నారు.

చెత్త సంపద కేంద్రం పనిచేస్తుందని ఈ చెత్తను అక్కడికి చేర వేసే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించి తడి,పొడి చెత్తను తీసుకెళ్లి సంపద కేంద్రానికి తరలిస్తామన్నారు. తద్వారా అక్కడ సేంద్రీయ ఎరువు తయారవుతుందని గ్రామస్తులకు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ప్రతి శని, ఆదివారాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టి. రాజ్ కుమార్, ఉప సర్పంచ్ గోగినేని అమర్‌నాథ్, ఎంపిటిసి,క్లాప్ మిత్రలు,పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవోపేతంగా శ్రీఅచలేశ్వరస్వామి ప్రతిష్టామహోత్సవం

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** పాగోలులోని శ్రీకైవల్యాశ్రమ చలాచల బోధోపదేశ మందిర ప్రాంగణంలో శ్రీకమలాత్మికా సహిత ఆచలేశ్వర పంచాయతన ప్రతిష్టామహోత్సవం శాస్త్రోక్తంగా అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఉదయం గం.10.24లకు మూలా నక్షత్రయుక్త మేషలగ్న పుష్కరాంశమందు శ్రీపరివార దేవతా సహిత శ్రీకమలాత్మికా సహిత అచలేశ్వర పంచాయతన యంత్ర ప్రతిష్ట, షణ్ణపతి కళాన్యాసం, జీవ కళాన్యాసం, ప్రాణప్రతిష్ట, ప్రాణం సూక్తం, నేత్రీన్మీలనం, దృష్టికుంభం, ధేనుదర్శనం, దర్పణ దర్శనం, దర్శనం, మహాబలిహరణ, ప్రతిష్టాంగ హోమం, మహాపూర్ణాహుతి తదితర కార్యక్రమాలు డా.వడ్లమాని సుబ్రహ్మణ్య అవధాని, కేదార శర్మల బ్రహ్మత్వంలో జరిగాయి. శ్రీ విద్యాసాగర్ గురూజీ పర్యవేక్షణలో జరిగిన ప్రతిష్టా కార్యక్రమాల్లో సాయి సుధాకర పూర్ణానందస్వామి, గురుదత్త శివరుద్రస్వామిలు పాల్గొన్నారు. మేనేజింగ్ ట్రస్టీ చాపరాల గాంధీప్రసాద్, ట్రస్టీ మేకా బంగారుబాబు, వక్కలగడ్డ దుర్గాప్రసాద్ దంపతులు పూజా కార్యక్రమాలు చేశారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని ప్రతిష్టామహోత్సవంలో పాల్గొన్నారు.



# చైల్డ్ హుడ్ సేవా కార్యక్రమాలు అభినందనీయం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** దివిసీమ ప్రాంతంలో చైల్డ్ హుడ్ స్వచ్ఛంద సేవా సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అవనిగడ్డ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి యువకుమార్ కొనియాడారు. ఆదివారము మండల పరిధిలోని పులిగడ్డ జాతీయ రహదారిలో పోలీస్ హౌస్ పోస్ట్ పక్కన చైల్డ్ హుడ్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సీఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు గత ఆరు సంవత్సరాలుగా చైల్డ్ హుడ్ స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని సంస్థ అధ్యక్షులు మత్తి శ్రీనివాసరావును అభినందించారు. సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కరోనా సమయంలో దివిసీమలో వీరి సేవలు ప్రారంభించి నేటికీ కొనసాగిస్తూ పేద విద్యార్థులకు మేమున్నామంటూ భరోసా కనిపిస్తూ సేవలందిస్తున్నారు అన్నారు సర్పంచ్ విజయ కుమార్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా ఇదే ప్రాంతంలో ప్రజల దాహార్తిని తీరుస్తూ సేవలు అందిస్తున్న చైల్డుడ్ సోషల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు. చైల్డుడ్ అధ్యక్షులు మాట్లాడుతూ 1981 -1984 మధ్యలో అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తెస్తూ గ్రామానికి ఏదో మంచి చేయాలని తలంపుతో గ్రూపుగా ఏర్పడి నాటి నుండి నేటి వరకు తమ వంతు సహాయంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మొట్టమొదటిసారిగా కరోనా సమయంలో జిల్లా వ్యాప్తంగా 30 లక్షల రూపాయల మందులను ఉచితంగా అందజేశామని, కొత్తపేట రోడ్డు లో గల అపర కర్మశాలకు మూడు లక్షల రూపాయల పైచిలుకు వెచ్చించి మరమత్తులు నిర్వహిస్తే నేడు గూడు లేని నిరుపేదలకు ఎంతోమందికి ఉపయోగపడుతుంది అన్నారు. అవనిగడ్డ పరిసర ప్రాంతాల ప్రజల దృష్టిలో పెట్టుకుని మహాప్రస్థానం రథమును మరో నెల రోజులలో అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు దివిసీమ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్లాస్టిక్ పై పోరాటం చేసే కార్యక్రమంలో భాగంగా మొదటిగా టీ స్టాల్ లో గాజు గ్లాసుల పంపిణీ కార్యక్రమం 24వ తేదీ సోమవారం శ్రీకారం చుట్టినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో లీలా కృష్ణ, అన్నపరెడ్డి కృష్ణ, బండే శ్రీనివాసరావు, జమ్మలమడుగు భాస్కర్ శర్మ, గంటా శ్రీనివాస్, కమిలి ప్రసాద్, షేక్ కరిముల్లా, యాసం శోభన్ బాబు, కుందేటి రత్నాకర్, సింహాద్రి రత్నారావు, మోపిదేవి శ్రీనివాసరావు కమ్మిలి శ్రీనివాసరావు సామర్ల మల్లికార్జునరావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అతిగా ఉప్పు వాడకం - ముప్పు

## ఆరోగ్య సూత్రాలు తప్పనిసరిగా పాటించాలి

### కేర్వెల్ హాస్పిటల్ డా. జి సుధీర్





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వివిధ వృత్తులలో ఉండి స్థిరపడి పేరు, ప్రఖ్యాతులు సంపాదించిన కుటుంబాలకు చెందిన వారి పిల్లలు సాధారణంగా ఆ వృత్తులనే ఎన్నుకుంటారు. రాజకీయాలు, సినీ రంగం, డాక్టర్లు, న్యాయవాదులు ఇలా పలు వృత్తులకు చెందిన కుటుంబాలకు చెందిన వారి పిల్లలు కూడా అదే బాటలో ఉండి స్థిరపడటానికి ఆసక్తి చూపుతారు. ఒక్కోసారి అందుకు భిన్నంగా కూడా ఆ కుటుంబాలకు చెందిన వారు వేరే వృత్తిలో ఉండి ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వస్తూ ఉంటారు. అలా తల్లి, తండ్రి రాజకీయాలలో ఉండి నియోజకవర్గానికి ఉత్తమ సేవలు అందిస్తుంటే ఆ రాజకీయ కుటుంబంలో పుట్టి చిన్నతనం నుండే ఆ రాజకీయాలను చూస్తూ పెరిగిన బిడ్డ పెద్ద అయిన తరువాత ఆ రాజకీయాలకు దూరంగా చదువుపై శ్రద్ధ వహించి డాక్టర్ అయి ప్రజలకు వైద్యం అందించాలని నిర్ణయించుకుని సాధించాడు. అతనే డాక్టర్ సుధీర్, ఎండి చదివి పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన రోగులకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తున్నారు. మచిలీపట్నం, పెడన అసెంబ్లీ నియోజకవర్గాల్లో గుడిసేవ రామారావు, గిరి కుమారి దంపతులంటే తెలియని వారు లేరు. భూస్వాములైన వారు రాజకీయాలలో మంచి గుర్తింపు పొందారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు అభిమానించే వ్యక్తులు. అందువల్లనే పెడన నియోజకవర్గం లోని పెడన మండల పరిషత్ అభివృద్ధికి గుడిసేవ రామారావు, గిరి కుమారీలు ఇద్దరు అధ్యక్షులుగా చేశారు. రామారావు పెడన మార్కెట్ యార్డ్ చైర్మన్గా కూడా పనిచేశారు. నాలుగు తరాల నుంచి రాజకీయాల్లో ఉన్న ఆ కుటుంబంలో ఇప్పుడు ఎవరు రాజకీయాల్లో లేకపోవడం వెలితిగా ఉంది. ఇక ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలనే తత్వం గల ఆ దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నారు. ఏ ఒక్కరు కూడా రాజకీయాల్లోకి రాలేదు. పెద్దబ్బాయి వ్యవసాయం, రెండో అబ్బాయి ఇంజనీరు, మూడో అబ్బాయి డాక్టర్ సుధీర్ ఎండి మెడిసిన్ డయాబెటియాలజీ, కార్డియాలజిస్ట్. ఈ సందర్భంగా డాక్టర్ సుదీర్ ను కలసి రాజకీయాల్లోకి వెళ్ళకుండా డాక్టర్ అవ్వడం పై ప్రశ్నించగా ఆయన మాట్లాడుతూ నా చిన్నతనం నుంచి గ్రామాల్లో పెరిగాను. వైద్యం అందక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడేవారు. చిన్నపాటి జ్వరానికి కూడా మచిలీపట్నం వెళ్ళవలసి వచ్చేది. రోగులు పడే బాధలు, కష్టాలు స్వయంగా చూసిన వాడిని గనుక వైద్య సేవలు అందరికీ అందించాలనే నిర్ణయం తీసుకుని ఆ దిశగా ఎండి చదివాను. డాక్టర్ సుధీర్ మచిలీపట్నంలో (2014) కేర్ వెల్ హాస్పిటల్ ప్రారంభించి అనతి కాలంలోనే 'హస్తవాసి' డాక్టర్ గా పేరు గడించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుదీర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండాలంటే తప్పనిసరిగా ఆరోగ్య సూత్రాలను పాటించవలసిందే అన్నారు. 'ఉప్పు' ముప్పు గనుక ఉప్పు వినియోగంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రుచి కోసమని ఎక్కువగా ఉప్పు కూరల్లో వాడితే కిడ్నీ, గుండె, బిపి, పక్షవాతం వచ్చే ప్రమాదాలు ఉన్నాయి. మితమైన ఆహారం ఎంతో మంచిది. భోజనంలో కూరలు ఎక్కువగా తినాలి. ఆకుకూరలు వాడకం ఎంతో మంచిది. వృద్ధులకు మలబద్ధకం సమస్య ఎక్కువగా ఉంటుంది గనుక పీచు పదార్థాలు, అరటిపండ్లు, జామకాయలు, పండ్లు తినాలి. కనీసం మూడు నుంచి నాలుగు లీటర్ల మంచి నీటిని ప్రతి రోజు తాగాలి. నడక, వ్యాయామం, యోగ, ప్రాణాయామం చేయటం వల్ల రోజంతా ఉత్సాహంగా తమ పనులు తామే చేసుకోగలుగుతారు. షుగర్ ఉన్న వారు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఏది పడితే అది తినకూడదు. పంచదార, కొబ్బరి నీళ్లు, ఐస్ క్రీములు, కూల్డ్రింక్స్, స్వీట్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోకూడదు. బీపీకి కూడా మజ్జిగ, పెరుగులో ఉప్పు వాడకూడదు. బయట ఆహార పదార్థాలు తినక పోవటమే మంచిది. సిగరెట్లు, ఆల్కహాల్ జోలికి వెళ్ళకూడదు. వేపుడుకూరలు, నిల్వమున్న అప్పడాలు, వడియాలు, ఊరబెట్టిన మిరపకాయలు, ఊరగాయలు తినకూడదు. వేసవిలో ఎండలో తిరగకూడదు. పనులు ఏవైనా ఉంటే ఉదయం 10 గంటల లోపు సాయంత్రాలు చూసుకోవాలి. వడదెబ్బ తగిలిన వారిని నీడకు తీసుకొచ్చి మంచినీరు తాగించి సేద తీర్చాలి. కాటన్ దుస్తులు ధరించడం అన్ని విధాలా మంచిది. ఎక్కువగా తన దగ్గరకు బిపి, షుగర్, థైరాయిడ్, ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తులు కేసులు వస్తున్నాయని డాక్టర్ సుదీర్ చెప్పారు. కేర్ వెల్ హాస్పిటల్ కు వచ్చే రోగులు సంతృప్తికరంగా ఆరోగ్యంగా ఉంటారు. ఎందుకంటే ఈ హాస్పిటల్ లో అన్ని టెస్టులు చేయడానికి అవసరమైన అన్ని సదుపాయాలు ఉన్నాయి గనుక రోగులు శ్రమ పడకుండా ఉంటారు. సంతృప్తికరమైన సేవలతో సంపూర్ణ ఆరోగ్యం అందించటం కేర్ వెల్ హాస్పిటల్ ప్రత్యేకత. రోగులకు అంతకంటే ఇంకేం కావాలి.

## విద్యుత్ ఉత్పాదనలో ఆల్ టైం హై రికార్డ్ సాధించిన డాక్టర్ ఎన్టీటీపీఎస్



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** విద్యుత్ ఉత్పాదనలో తన రికార్డులను తానే తిరగరాసుకుంటూ డాక్టర్ ఎన్టీటీపీఎస్ మరో ఘనతను సాధిం చింది. చీఫ్ ఇంజనీర్ (ఓ& యం), టి నాగరాజు సారధ్యంలో డాక్టర్ ఎన్టీటీపీఎస్, ఒకే రోజు 52.73 మిలియన్ యూనిట్లను ఉత్పత్తి చేసి ఆల్ టైం హై రికార్డ్ సాధించి చరి త్రలో మరో మైలురాయిని చేరుకుంది. ఇదే నెల18 వ తారీఖున అత్యధికంగా 51.63 మిలియన్ యూనిట్ల రికార్డ్ ఉత్పత్తిని సాధించింది. ఇటీవలి డాక్టర్ ఎన్టీటీపీఎస్ ఎనిమిదో యూనిట్ 800 మెగావాట్ సామర్థ్యంతో వాణిజ్య ఉత్పాదన ప్రారంభించినప్పటి నుంచి సాంకేతికంగా ఎన్ని సమస్యలు తలెత్తినను విద్యుత్ ఉత్పాదన లో డాక్టర్ ఎన్టీటీపీఎస్ రికార్డులు మోత మోగిస్తూ వస్తోంది. చీఫ్ ఇంజనీర్(ఓ&ఎమ్) నాగరాజు మాట్లాడుతూ, ఏపీ జెన్కో మేనేజింగ్ డైరెక్టర్ కె.వి.ఎన్ చక్రధర్ బాబు, ఐఏఎస్ వారి సహకారంతో ఇంతటి ఘన విజయం సాధించామని ఆయన ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ ఘనత సాధించడంలో ప్రతి ఒక్క ఇంజనీర్,ఉద్యోగి, కార్మికుడి పాత్ర ఉందని, భవిష్యత్తులో అందరం కష్టపడి సంస్థకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన కోరారు. ఇంతటి ఘన విజయం సాధించడానికి కార్మికులు, ఉద్యోగులు, ఇంజనీర్లు ఎంతో శ్రమించారని ఈ సందర్భంగా ప్రతి ఒక్క కార్మికుడికి ఇంజనీర్ కి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే 4వ యూనిట్ నిరవధికంగా వంద రోజులు విద్యుత్తు ఉత్పత్తిని సాధించి 24వ సారి వంద రోజులు రికార్డును సాధించింది. ఈ సందర్భంగా సూపరింటెండింగ్ ఇంజనీర్ జి. తిరుమల ప్రసాద్, వారి బృందానికి, చీఫ్ ఇంజనీర్ నాగరాజు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి రికార్డులు మరెన్నో సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అదే కోవలో మరికొన్ని యూనిట్లు 50 రోజులు పూర్తి చేసుకొని వందరోజుల రికార్డును సాధించడానికి సిద్ధంగా ఉన్నాయని అన్నారు. డాక్టర్ ఎన్టీటీపీఎస్ యూనిట్లు సుమారు 40 సంవత్సరాలు దాటినను ప్రభుత్వము, ఏపీ జెన్కో మేనేజ్మెంట్ వారి సహకారంతో, ఎంతో నిష్ణాతులైన ఇంజనీర్లు, కార్మికులు ఎంతో శ్రమిస్తూ, ఎంతో సమర్థవంతంగా విద్యుత్ ఉత్పాదన కావిస్తున్నామని అన్నారు. ఇటీవల కాలంలో ఇంచుమించు అన్ని యూనిట్లను వార్షిక మరమ్మత్తులు పూర్తిచేసి విజయవంతంగా విద్యుత్ ఉత్పాదన సాగిస్తున్నామని, నాణ్యమైన విద్యుత్తు ఉత్పత్తి చేసి ప్రజలకు అందించడంలో విద్యుత్ ఉద్యోగులందరూ ఎంతో శ్రమిస్తున్నారని ఆయన కొనియాడారు. రాబోవు కాలంలో, అన్ని సాంకేతిక సమస్యలను అధిగమించి వచ్చే వేసవికి నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తి చేసి, కాలుష్య రహిత సంస్థగా తీర్చిదిద్దుటలో ఉద్యోగులు కార్మికులతో పాటు ప్రజలందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.



## కైవల్యాశ్రమంలో వైభవంగా శ్రీ కమలాత్మికా సహిత అచలేశ్వర పంచాయతన ప్రతిష్ట

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండల పరిధిలోని పాగోలులో నూతనంగా నిర్మించిన శ్రీకైవల్యాశ్రమ చలాచల బోధోపదేశ మందిరంలో శ్రీ కమలాత్మికా సహిత అచలేశ్వర పంచాయతన ప్రతిష్టా మహోత్సవాలు వైభవంగా జరిగాయి. ప్రాతూరి విద్యాసాగర్ గురూజీ పర్యవేక్షణలో డాక్టర్ వడ్లమాని సుబ్రహ్మణ్య అవధాని, వడ్లమాని కేదారశర్మల నేతృత్వంలో ఆలయ మేనేజింగ్ ట్రస్టీ చాపరాల గాంధీప్రసాద్, ట్రస్టీ మేకా సత్యనారాయణ ప్రసాద్ (బంగారుబాబు), వక్కలగడ్డ దుర్గాప్రసాద్ దంపత్ సమేతంగా హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం ఉదయం మూలా నక్షత్రయుక్త మేష లగ్న పుష్కరాంశమందు ప్రతిష్టా మహోత్సవం జరిగింది. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రతిష్టా మహోత్సవంలో భాగస్వాములు అయ్యారు.



## కృష్ణాజిల్లా స్థాయి సమీక్షా సమావేశం



**పెనమలూరు మేజర్ న్యూస్ :** శాసన మండలి ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఆదివారం పెనమలూరులో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కార్యాలయంలో కృష్ణాజిల్లా స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు, గన్నవరం, పెడన, గుడివాడ ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావ్, కాగిత కృష్ణప్రసాద్, వెనిగండ్ల రాము, అవనిగడ్డ నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, మచిలీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బండి రామకృష్ణ, జిల్లా ముఖ్య నాయకులు విచ్చేశారు.



## కేజీబీవీ ప్రిన్సిపాల్ను విధుల్లోకి తీసుకోవాలి

### తల్లిదండ్రులు విజ్ఞప్తి



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న మీరున్నిసా బేగం నువిధుల్లోకి తీసుకోవాలని కోరుతూ పాఠశాల పేరెంట్స్ కమిటీ ఆదివారం పాఠశాల ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థినులకు విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపెట్టడమే కాకుండా వారిని ప్రోత్సహిస్తూ చదువులో ఉన్నతంగా రాణించేలా చేసిన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవడం బాధాకరమన్నారు. పాఠశాలలోని కొందరు కావాలని ప్రిన్సిపల్ పై కక్ష కట్టి ఈ విధంగా ఇబ్బందులకు గురి చేశారన్నారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో జోక్యం చేసుకుని మెరున్నిసా బేగం కు న్యాయం చేయాలని కోరారు. పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న సమయంలో ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయడం వల్ల విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విధుల్లో నుంచి తొలగించిన ప్రిన్సిపల్ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు విద్యార్థులు తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తిరునాళ్లకు సిద్ధమైన శ్రీ పార్వతీ సహిత సంగమేశ్వర స్వామి దేవాలయం

**నందిగామ, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:** దక్షిణ కాశీగా పేరుగాంచిన జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని నందిగామ మండలం దాములూరు కూడలి శ్రీ పార్వతి సహిత సంగమేశ్వర స్వామి దేవాలయం మహాశివరాత్రి తిరణాల మహోత్సవాలకు విద్యుత్ దీపాలతో రంగులతో సర్వాంగ సుందరంగా ముస్తాబైంది, మహాశివరాత్రి పురస్కరించుకొని సంగమేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 25వ తేదీ నుండి నాలుగు రోజులపాటు జరిగే తిరణాల కు ఉభయ తెలుగు రాష్ట్రాలలోని పలు ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భక్త సులబడైన కోర్కెలు తీర్చే సంగమేశ్వర స్వామి దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకుంటారు. మహాశివరాత్రి పర్వదినాన కూడలి వైరా సంఘం వద్ద తెల్లవారుజాము నుండి భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుంటారు సంగం ప్రాంతంలో పితృదేవతలకు పిండ ప్రదానంతోపాటు పలు సామాజిక వర్గాల వారు జంగమయ్యకు పూజలు చేస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఈవో నారాయణ నరసింహమూర్తి ఉత్సవ కమిటీ సభ్యుడు గింజుపల్లి శ్రీనివాసరావు పర్యవేక్షణలో తిరణాలకు వచ్చే భక్తులకు తొట్టి స్నానాలు జల్లు స్నానాలతో పాటు దుస్తులు మార్చుకునేందుకు శిబిరాలు ఏర్పాట్లు, స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. 25వ తేదీ మంగళవారం గణపతి పూజ స్వామి వారిని పెళ్లి కుమారుడు చేయటం పుణ్యాహవాచనం మండపారాధన, అంకురారోపణ అగ్ని ప్రతిష్టాపన ధ్వజారోహణం, 26 తేదీ బుధవారంమహాశివరాత్రి పర్వదినాన స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకాలు మూలమంత్ర హోమాది క్రతువులు, ఎదురుకోలోత్సవం, ఈ లింగోద్భవ సమయంలో ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ వేదికపై శ్రీ పార్వతీ సహిత సంగమేశ్వర స్వామి దివ్య కళ్యాణం, 27వ తేదీ గురువారం స్వామివారికి రుద్రాభిషేకం రుద్ర హోమం, పంచసూక్త హోమాలు, బలిహరణ, 28వ తేదీ శుక్రవారం స్వామివారికి విశేష అర్చనలు రుద్రహోమం పార్వతి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, కుంకుమార్చనలు మూలమంత్ర హోమాది క్రతువులు, వసంతోత్సవం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో నారాయణ నరసింహమూర్తి తెలిపారు, ప్రతిరోజు రాత్రి ఆలయ ప్రాంగణంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూచిపూడి భరతనాట్యంజానపద నృత్య ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు..







# సుదర్శి స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయం



## స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభిరామ్

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో సుదర్శి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలు అభినందనీయమని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభిరామ్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నియోజకవర్గంలోని నాగాయలంక మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్త బొబ్బా గోవర్ధన్ ఆర్థిక సహకారంతో సుదర్శి స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా శంకరా కంటి ఆసుపత్రి వైద్యులు ఏర్పాటు చేసిన 49 వ ఉచిత కంటి వైద్య శిబిరంలో పట్టాభిరామ్ పాల్గొన్నారు. సుదర్శి స్వచ్ఛంధ సేవా సంస్థ నిస్వార్థంగా చేస్తున్న సేవను గుర్తించి కొన్ని నెలల పాటు ఇక్కడ జరిగే వైద్య శిబిరాలకు గోవర్ధన్ ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు రావడం గర్వకారణమని పట్టాభిరామ్ తెలిపారు. ఈ సంస్థ ద్వారా ఎంతో మందికి క్యాటరాక్ట్ ఆపరేషన్లు చేయిస్తున్న సంస్థ నిర్వాహకులు తలశిల రఘు శేఖర్, కన్నెగంటి నారాయణ లకి పట్టాభి రామ్ అభినందనలు తెలియజేశారు. అనంతరం నాగాయలంక గ్రామంలో నిర్వహిస్తున్న పోతురాజు స్వామి జాతర కార్యక్రమంలో పట్టాభిరామ్ పాల్గొన్నారు..ఆలయ పూజారులు పట్టాభి రామ్ కి స్వామి వారి దర్శనం కల్పించి ఆశీస్సులు అందచేసారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎంతో వైభవంగా జరుగుతున్న పోతు రాజు స్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని పట్టాభి రామ్ స్పష్టం చేశారు..అనంతరం నాగాయ లంక, ఘంట సాల మండలం లోని లంకపల్లి గ్రామంలో కృష్ణా,గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల కూటమి ఎంఎల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గతంలో శాసన సభ ఎన్నికలకి ఓటు వేసినట్లుగా ఈ ఓటు ఉండదని ప్రతి ఒక్కరూ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పక్కనే ఒకటవ నంబర్ అంకె వేయాలని ఓటు వేసేటప్పుడు జాగ్రత్తగా వేయాలని గతం లో ఇలాగే కొన్ని వేల ఓట్లు మురిగిపోయాయని కాబట్టి ఓటు వేసే సమయంలో జాగ్రత్తగా పరిశీలించి ఓటు వేయాలని పట్టభద్రులకి పట్టాభి రామ్ సూచించారు..గత ఎనిమిది నెలలుగా రాష్ట్రం లో జరుగుతున్న అభివృద్ధి గురించి,తీసుకువచ్చిన పెట్టుబడుల గురించి,నిరుద్యోగులకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాల గురించి పట్టభద్రులకి తెలియచేసి పట్టభద్దుల్ని ఓటు అడగాలని పట్టాభి రామ్ స్పష్టం చేశారు..రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూస్తుంటే కచ్చితంగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపు ఖాయమైనట్టే అన్న విషయం అర్ధమై పోతుందనీ పట్టాభి రామ్ తెలిపారు..పోలింగ్ ప్రారంభమై ముగిసేంత వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా జాగ్రత్తగా ఉండాలని పట్టాభి కోరారు..ఈ కార్యక్రమంలో బొబ్బా గోవర్ధన్, టీడీపీ నాయకులు మండవ బాలవర్ధీ రావు, మేడికొండ విజయ్,ఘంటసాల మండల టీడీపీ అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు,నీటి సంఘాల అధ్యక్షుడు పరిసే చలపతి రావు,టీడీపీ నాయకులు కొమ్మా రెడ్డి లీలా కృష్ణయ్య కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులకు సత్కారం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** కేదరాజేశ్వరి పేట ఫ్యూచర్ పాత్ స్కూల్లో ఓపెన్ ఇంటర్ విద్యను అభ్యశించి నేటితో (ఆదివారం) క్లాసులు ముగిసిన సందర్భంగా తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారికి శాలువాలు కప్పి సత్కారం చేశారు. 10వ తరగతితో చదువులు నిలిపివేసి కొన్ని సంత్సరాలు గడిచినప్పటికి పై తరగతులు చదవలేదనే బాధను తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఏపీఓఎస్ఎస్ ద్వారా పై చదువులు పూర్తి చేసుకునేందుకు అవకాశం కల్పించడం మంచి పరిణామన్నారు. తమ కోసం ప్రభుత్వ సెలవు దినాల్లో పాఠాలు బోధించిన అధ్యాపకులను సత్కరించుకుని వారి దీవెనలు తీసుకున్నారు. సులభతరంగా అర్థం చేసుకునేలా ఆదివారం, రెండవ శనివారంలు తరగతులు నిర్వహించి పాఠ్యాంశాలను బోధించిన ఉపధ్యాయులకు, ఫ్యూచర్ పాత్ స్కూల్ యాజమాన్యంకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరూ కూడ చక్కగా చదివి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణితులు కావాలని, ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయలు విద్యార్థులను దీవించారు.

## ప్రతిష్టామహోత్సవంలో ఎంపీ బాలసౌరి



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** పాగోలులోని శ్రీకమలాత్మికా సహిత అచలేశ్వర పంచాయతన ప్రతిష్టామహోత్సవంలో బందరు ఎంపీ వల్లభనేని బాలసౌరి పాల్గొన్నారు. కైవల్యాశ్రమ మందిర ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన ఆలయాన్ని ఎంపీ సందర్శించి ప్రతిష్టా పూజలు చేశారు. ఆలయ ట్రస్టీ మేకా బంగారు బాబు ఎంపీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు పైడిపాముల కృష్ణకుమారి, డొక్కు నాగేశ్వరరావు, నేతలు పరుచూరి సుభాష్ చంద్రబోస్, గొర్రెపాటి వెంకట రామకృష్ణ, వేమూరి రమేష్బాబు, వేమూరి గోవర్ధన్, కోసూరు శివాజీ, తుటారం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రతిష్టాపూజల్లో పాల్గొనగా, ట్రస్టీ బంగారుబాబు ప్రభృతులు బుద్ధప్రసాద్ను సత్కరించారు.

## వసతి గృహ విద్యార్థులకు స్టేషనరీ సరఫరా



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు విద్యార్థుల కోసం పది రకాల స్టేషనరీ సరఫరా చేసినట్లు బాలికల వసతి గృహం హెచ్ డబ్ల్యు ఓ ఆర్ అనురాధ తెలిపారు. ఆదివారం విద్యార్థులకు వీటిని అందజేస్తూ, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ ద్వారా విద్యార్థులకు బ్రౌన్ షీట్స్ జామెంట్రీ బాక్సులు పెన్నులు పెన్సిల్లు గ్రాఫ్ బుక్స్ మ్యాప్ పాయింట్ బుక్స్ ఎరేజర్లు షాపునర్లు స్కెచ్ పెన్లు స్కేలు పంపిణీ చేయడం జరిగిందని అనురాధ చెప్పారు

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999